# 'రామన్‌మెగసెసె' పొందిన మొదటి భారతీయుడు?

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం
జనరల్ నాలెడ్జ్



## నోబెల్ బహుమతులు

- ప్రపంచంలో అత్యంత పురాతనమైన, గొప్ప పురస్కారాలు.
- ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం స్వీడన్ ప్రభుత్వం 1901లో 5 రంగాల్లో ప్రారంభించింది.
- ప్రస్తుతం 6 రంగాల్లో ఇస్తున్నారు

1. శాంతి 2. సాహిత్యం
3. భౌతిక శాస్త్రం 4. రసాయన శాస్త్రం
5. వైద్య శాస్త్రం 6. ఆర్థిక శాస్త్రం

- నోబెల్ శాంతి బహుమతిని నార్వే పార్లమెంటు నిర్ణయిస్తుంది. అందువల్ల దీన్ని నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానం చేస్తారు.
- మిగిలిన ఐదు పురస్కారాలను స్వీడన్ రాజధాని స్టాక్‌హోంలో ప్రదానం చేస్తారు.
- 6 పురస్కారాలను కూడా ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న అందజేస్తారు.
- బహుమతికి ఇచ్చే నగదు సుమారు 1.1 మిలియన్ డాలర్లు ఉంటుంది.

**మొదటి గ్రహీతలు**

- శాంతి బహుమతి పొందిన మొదటి వ్యక్తి- హెన్రీ డ్యూనాంట్ (స్విట్జర్లాండ్)
- నోబెల్ బహుమతి పొందిన మొదటి మహిళ- మేడం క్యూరి (ఫ్రాన్స్- 1903- భౌతిక శాస్త్రం)
- రెండు రంగాల్లో నోబెల్ బహుమతి పొందిన మొదటి వ్యక్తి - మేడం క్యూరీ(1903 & 1911)
- అతిపిన్న వయసులో నోబెల్ బహుమతి పొందిన వ్యక్తి - మలాలా యూసఫ్ జాయ్ (పాకిస్థాన్)-2014 శాంతి
- ఎక్కువ వయసులో పొందిన వ్యక్తి- జాన్ గుడెనఫ్ (అమెరికా) 97 సంవత్సరాలు
- అత్యధికంగా అమెరికా నుంచి 400 పైగా పొందారు
- రెడ్‌క్రాస్ సంస్థకు మూడుసార్లు నోబెల్ శాంతి బహుమతి లభించింది.
- మలేరియా పరాన్న జీవిని కనుగొన్న రోనాల్డ్‌రాస్‌కు వైద్య శాస్త్రంలో నోబెల్ 1902లో లభించింది.
- దలైలామా (టిబెట్)కు నోబెల్ శాంతి బహుమతి 1989లో లభించింది.

**'నోబెల్' పొందిన భారతీయులు**

1. రవీంద్రనాథ్ ఠాగూర్- 1913- సాహిత్యం- గీతాంజలి
2. సి.వి.రామన్- 1930- భౌతిక శాస్త్రం - రామన్ ఫలితం
3. హరగోవింద్ ఖురానా- 1968- వైద్య శాస్త్రం- కృత్రిమ జన్యువు
4. మదర్ థెరిస్సా-1979 - శాంతి సమాజ సేవ
5. ఎస్.చంద్రశేఖర్-1983- భౌతిక శాస్త్రం- చంద్రశేఖర్ ఫలితం
6. అమర్త్యసేన్- 1998- ఆర్థిక శాస్త్రం- సంక్షేమ ఆర్థిక శాస్త్రం
7. వి.రామకృష్ణన్-2009- రసాయన శాస్త్రం- రైబోజోమ్
8. కైలాస్ సత్యార్థి- 2014- శాంతి - బాలకార్మిక నిర్మూలన
9. అభిజిత్ బెనర్జీ- 2019- ఆర్థిక శాస్త్రం- పేదరిక నిర్మూలన

- నోబెల్ బహుమతి పొందిన భారత సంతతి బ్రిటిష్ పౌరుడు-వి.ఎస్. నైపాల్ (2001-సాహిత్యం)
- నోబెల్ బహుమతి పొందిన మొదటి ముస్లిం మహిళ- షిరిన్ ఎబాది (ఇరాన్) - 2003-శాంతి

**2024 నోబెల్ గ్రహీతలు**

1. శాంతి- నిహన్ హిడాంకో (జపాన్)
2. సాహిత్యం-హాన్‌కాంగ్ (దక్షిణ కొరియా)
3. భౌతిక శాస్త్రం- జఫ్రీ హింటన్, జాన్ హోప్‌ఫీల్డ్
4. రసాయన శాస్త్రం- డేవిడ్ హస్సాబిస్, డేవిడ్ బాకర్, జాన్ జంపర్
5. వైద్య శాస్త్రం- విక్టర్ అంబ్రోస్, గ్యారీ రవ్‌కున్
6. ఆర్థిక శాస్త్రం-జేమ్స్ ఎ.రాబిన్‌సన్, సైమన్ జాన్సన్, డరోన్ అసిమోగ్లు

**రామన్ మెగసెసె అవార్డు**

- ఆసియా ఖండపు అత్యున్నత పురస్కారం
- ఆసియా ఖండపు నోబెల్ బహుమతి
- ఫిలిప్పీన్స్ ప్రభుత్వం మెగసెసె జ్ఞాపకార్థం 1957లో 5 రంగాల్లో ప్రారంభించింది.
- 2002లో 6వ రంగంలో (ఎమర్జెన్సీ లీడర్‌షిప్) ప్రారంభించింది.
- 2008 వరకు ఆరు రంగాల్లో ఇచ్చారు. కానీ ప్రస్తుతం ఆ రంగం గురించి పేర్కొనడం లేదు.

**గతంలో ఇచ్చిన రంగాలు**

1. అంతర్జాతీయ శాంతి అవగాహన
2. సామాజిక నాయకత్వం
3. పత్రికా రచన, సాహిత్యం, సృజనాత్మక కళలు
4. ప్రజాసేవ 5.ప్రభుత్వ సేవ
6. ఎమర్జెన్సీ లీడర్‌షిప్

- ఈ పురస్కారాన్ని ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో ప్రదానం చేస్తారు.
- ఈ పురస్కారం నగదు- 50000 డాలర్లు
- నగదును అమెరికాలోని ఫోర్డ్ ఫౌండేషన్ ఇస్తుంది
- ఈ పురస్కారాన్ని పొందిన మొదటి భారతీయుడు- ఆచార్య వినోబా భావే(1958)
- ఈ పురస్కారాన్ని పొందిన మొదటి భారతీయ మహిళ- మదర్ థెరిస్సా(1962)

**2024లో గ్రహీతలు (2024, నవంబర్ 16)**

- మియాజాకి హయావో (జపాన్)- ఘిబ్లి యానిమేషన్ స్టూడియో సహ వ్యవస్థాపకుడు
- కర్మ పుంట్ షో (భుటాన్)- స్కాలర్ & సామాజిక కర్త
- గ్రామీణ డాక్టర్ల ఉద్యమం (థాయ్‌లాండ్) గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యాన్ని కాపాడినందుకు
- ఫర్వ్యాజా ఫర్హాన్ (ఇండోనేషియా)- పర్యావరణ వేత్త
- గుయేన్ థి గోక్ ఫోంగ్ (వియత్నాం)- వైద్యుడు
- అరవింద్ కేజ్రీవాల్‌కు ఈ పురస్కారం 2006లో లభించింది.

**ఈ పురస్కారాన్ని పొందిన తెలుగువారు**

1. డా.శాంతా సిన్హా
2. పాలగుమ్మి సాయినాథ్
3. బెజవాడ విల్సన్

- ఈ పురస్కారాన్ని కిరణ్‌బేడి, టీఎన్ శేషన్, జేఎం లింగ్డో రవి కన్నన్ కూడా పొందారు

**భారతరత్న అవార్డు**

- భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారం
- ప్రారంభం- 1954
- కేంద్ర హోంశాఖ ప్రదానం చేస్తుంది
- పౌర పురస్కారాల కమిటీకి చైర్మన్- ఉపరాష్ట్రపతి
- పొందినవారికి ఎలాంటి నగదు ఇవ్వరు
- మొదటి గ్రహీత- సి.రాజగోపాలచారి

**1954లో పొందిన మరో ఇద్దరు**

1. సి.వి. రామన్ 2. సర్వేపల్లి రాధాకృష్ణన్

- ఈ పురస్కారం పొందిన మొదటి మహిళ- ఇందిరాగాంధీ (1971)

**మొత్తం మహిళల సంఖ్య-5**

1. ఇందిరాగాంధీ (1971)
2. మదర్ థెరిస్సా (1980)
3. అరుణా అసఫ్ అలీ (1997)
4. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి (1998)
5. లతా మంగేష్కర్ (2001)

**ఈ పురస్కారాన్ని 2024 వరకు మొత్తం 53 మంది పొందారు**

**2024లో పొందినవారు**

1. ఎల్.కె అద్వానీ (మాజీ ఉప ప్రధాని)
2. కర్పూరీ ఠాకూర్ (బీహార్ మాజీ ముఖ్యమంత్రి)
3. చౌదరీ చరణ్ సింగ్ (మాజీ ప్రధాని)
4. పి.వి. నరసింహారావు (మాజీ ప్రధాని)
5. ఎం.ఎస్. స్వామినాథన్ (వ్యవసాయ శాస్త్రవేత్త)

- మరణానంతరం ఈ పురస్కారం పొందిన మొదటి వ్యక్తి- లాల్ బహదూర్ శాస్త్రి- 1966
- ఈ పురస్కారాన్ని పొందిన విదేశీయులు- 2

1. ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ (1987) - పాకిస్థాన్
2. నెల్సన్ మండేలా (1990)- దక్షిణాఫ్రికా

- ఈ పురసర్కారాన్ని పొందిన మొదటి సంగీత వేత్త- ఎం.ఎస్. సుబ్బులక్ష్మి
- పిన్న వయసులో పొందిన, ఏకైక క్రీడాకారుడు- సచిన్ టెండూల్కర్ (2014)

**ఈ పురస్కారాన్ని పొందిన శాస్త్రవేత్తలు-4**

1. సి.వి. రామన్ (1954)
2. ఎ.పి.జె. అబ్దుల్ కలాం (1997)
3. డా. సి..ఎన్.ఆర్. రావు (2014)
4. ఎం.ఎస్. స్వామినాథన్ (2024)

- ఈ పురస్కారాన్ని అత్యంత ఎక్కువ వయస్సులో పొందిన వ్యక్తి- డి.కె. కార్వే(1958)- 100 సంవత్సరాలు
- ఈ పురస్కారాన్ని పొందిన సినిమా నటుడు- ఎం.జి. రామచంద్రన్ (1988)

**నాలుగు పౌర పురస్కారాలను పొందినవారు -5**

1. ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ (2001)
2. పండిట్ భీమ్ సేన్ జోషి (2008)
3. భూపేణ్ హజారికా (2017)
4. ఎం.ఎస్. స్వామినాథన్ (2024)
5. సత్యజిత్ రే (1992)

**ఆస్కార్ అవార్డులు**

- ప్రపంచంలో పురాతనమైన, గొప్ప సినిమా పురస్కారాలు
- ప్రారంభం- 1929
- అమెరికన్ అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ప్రదానం చేస్తుంది.
- మరో పేరు- అకాడమీ అవార్డులు
- ఇచ్చే రంగాలు-24, ఎలాంటి నగదు ఇవ్వరు.
- ప్రదానం చేసే ప్రదేశం- డాల్బీ థియేటర్ - లాస్ ఏంజెల్స్ (యూఎస్ఏ)
- ఆస్కార్ అవార్డు పొందిన మొదటి భారతీయ వ్యక్తి- భాను అథయా (1983) గాంధీ

**ఆస్కార్ పొందిన భారతీయులు**

1. ఎ.ఆర్. రెహమాన్ 2. గుల్జార్
3. రసూల్ పి.కుట్టి (స్లమ్ డాగ్ మిలియనీర్)

- 2023లో RRR చిత్రానికి ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఈ పురస్కారం లభించింది
- ప్రత్యేక ఆస్కార్ (జ్యూరీ) అవార్డు పొందిన ఏకైక భారతీయుడు- సత్యజిత్ రే (1992)
- ఉత్తమ విదేశీ భాషా చిత్రం కేటగిరీలో ఫైనల్‌కు చేరుకున్న భారతీయ చిత్రాలు - 3

1. మదర్ ఇండియా (1957)
2. సలాం బాంబే (1989)
3. లగాన్ (2002)

96వ ఆస్కార్ అవార్డులు (2024)

- ప్రదానం చేసిన తేదీ- మార్చి 10
- ఉత్తమ చలన చిత్రం- ఓపెన్ హైమర్ (క్రిస్టోఫర్ నోలాన్)
- ఉత్తమ నటుడు - సిలియన్ మర్ఫీ (ఓపెన్ హైమర్)
- ఉత్తమ నటి - ఎమ్మా స్టోన్ (పూర్ థింగ్స్)
- ఉత్తమ దర్శకుడు- క్రిస్టోఫర్ నోలాన్ (ఓపెన్ హైమర్)
- ఉత్తమ సహాయ నటుడు - జూనియర్ రాబర్ట్ డౌనీ (ఓపెన్ హైమర్)
- ఉత్తమ సహాయ నటి- డేవిన్ జాయ్ రాన్ డోల్ఫ్ (ది హోల్డ్ ఓవర్స్)
- ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం - '20 డేస్ ఇన్ మారియుపోల్'
- 2024లో అత్యధికంగా ఓపెన్ హైమర్ చిత్రానికి ఏడు ఆస్కార్‌లు లభించాయి
- 2024లో భారతదేశం నుంచి నామినేట్ అయిన చిత్రం - 2018 (మళయాలం) దర్శకుడు- జూడే ఆంటోని జోసెఫ్

**దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు**

- భారతదేశపు అత్యున్నత చలన చిత్ర పురస్కారం
- దాదాసాహెబ్ ఫాల్కే భారత చలనచిత్ర పితామహుడు
- మొదటి సినిమా- రాజాహరిశ్చంద్ర-1913
- కేంద్ర సమాచార ప్రసార శాఖ ప్రదానం చేస్తుంది
- నగదు రూ.10 లక్షలు, స్వర్ణకమలం
- మనదేశ మొదటి టాకీ చిత్రం- ఆలం ఆరా (1931)
- ఈ పురస్కార మొదటి గ్రహీత - దేవికారాణి రోరిచ్ (బెంగాలీ)
- 2023-24కు గాను ఈ పురస్కారం పొందిన వ్యక్తి- మిథున్ చక్రవర్తి
- ఈ పురస్కారం పొందిన తెలుగువారు-6

**జాతీయ చలన చిత్ర అవార్డులు (2024)**

- ప్రారంభం -1954
- కేంద్ర సమాచార ప్రసార శాఖ 24 రంగాల్లో ప్రదానం చేస్తుంది
- 2024లో 70వ చలన చిత్ర పురస్కారాలను అందజేశారు.

**70వ చలన చిత్ర పురస్కార గ్రహీతలు**

1. ఉత్తమ చలనచిత్రం- ఆట్టం ( మలయాళం) ఆనంద ఏకర్షి
2. ఉత్తమ నటుడు - రిషబ్ షెట్టి ( కాంతార -కన్నడ)
3. ఉత్తమ నటి- నిత్యామీనన్ (తిరుచిత్రమ్‌బాలం- తమిళం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్- గుజరాతీ)
4. ఉత్తమ దర్శకుడు - సరోజ్ ఆర్. బార్జత్య (ఉంచాయ్- హిందీ)
5. ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రం- కార్తీకేయ -2

- ఉత్తమ సహాయ నటుడు- పవన్ మల్హోత్ర (ఫౌజ్) ( హార్యాన్వి)
- ఉత్తమ సహాయ నటి - నీనా గుప్తా (ఉంచాయ్-హిందీ)
- ఉత్తమ హోల్‌టైమ్ పాపులర్ వినోద చిత్రం - కాంతార ( కన్నడ -రిషబ్ షెట్టి)
- 2023లో RRR చిత్రనాకి 6 జాతీయ అవార్డులు లభించాయి

**భారతీయ జ్ఞానపీఠ్ అవార్డు**

- భారతదేశపు అత్యున్నత సాహితీ పురస్కారం
- ప్రారంభం- 1965
- కేంద్ర సాహిత్య అకాడమీ ప్రదానం చేస్తుంది
- నగదు - రూ.11 లక్షల, కంచు వాగ్దేవి విగ్రహం
- భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషలతో పాటు ఇంగ్లీషులో రచనలు చేసిన వారికి ఇస్తారు
- మొదట ఒక నవలకు (1965-82) ఇచ్చేవారు. తర్వాత జీవితకాల పురస్కారం
- మొదటి గ్రహీత- శంకర్ కురూప్ (మలయాళీ)- ఒడుక్కుజల్
- మొదటి మహిళ- ఆశపూర్ణదేవి (బెంగాళీ) 1976
- నవల - ప్రథోమ్ ప్రతిశుతి

**2023 సంవత్సరానికి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీతలు**

1. గుల్జార్ (ఉర్దూ) - 5వ ఉర్దూ రచయిత
2. జగద్గురు రామభద్రాచార్య (సంస్కృతం) 2వ వ్యక్తి
3. ఈ పురస్కారం పొందిన తెలుగురువారు -3

- విశ్వనాథ సత్యనారాయణ - 1970
- పి. నారాయణ రెడ్డి - 1988
- రావూరి భరద్వాజ - 2012.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### సీఎఫ్‌టీఆర్‌ఐలో...

**సీఎస్ఐఆర్- సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఎఫ్‌టీఆర్ఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 34
- పోస్టులు: జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, జూనియర్ స్టెనోగ్రాఫర్, టెక్నికల్ అసిస్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 10
- వెబ్‌సైట్: https://cftri.res.in

### ఎయిర్‌పోర్ట్స్ అథారిటీలో...

**ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 89
- పోస్టులు: జూనియర్ అసిస్టెంట్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 11
- వెబ్‌సైట్:https://www.aai.aero

### సైంటిస్టులు..

**సీఎస్ఐఆర్-నేషనల్ మెటలర్జికల్ ల్యాబొరేటరీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: సైంటిస్ట్
- అర్హతలు: ఎంఈ, ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు అనుభవం ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 8
- వెబ్‌సైట్: https://nml.res.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్ : తెలంగాణ ఉద్యమ చరిత్ర, పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# దేశ పౌరసత్వం గురించి ఏ ఆర్టికల్స్‌లో వివరించారు?

ఆర్.ఆర్.బి, గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ



**102. పశ్చిమ బెంగాల్‌లోని డార్జీలింగ్ ప్రాంతాన్ని గూర్ఖా డెవలప్‌మెంట్ హిల్ కౌన్సిల్ పేరుతో 1988లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఏ షెడ్యూల్‌లో చేర్చింది?**
ఎ) 5వ షెడ్యూల్ బి) 6వ షెడ్యూల్
సి) 3వ షెడ్యూల్ డి) 9వ షెడ్యూల్

**103. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. జాతీయ హిందీ భాషా దినోత్సవం - సెప్టెంబర్ 14
బి. తెలుగు భాషా దినోత్సవం - ఆగస్టు 29
సి. అంతర్జాతీయ మాతృభాషల దినోత్సవం - ఫిబ్రవరి 21
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి
సి) ఎ, బి డి) బి

**104. 71వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ద్వారా రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చిన భాషల్లో కింది వాటిలో లేనిదాన్ని గుర్తించండి.**
ఎ) 16వ భాషగా కొంకణి
బి) 17వ భాషగా మణిపురి
సి) 18వ భాషగా నేపాలి
డి) 19వ భాషగా కాశ్మీరీ

**105. 92వ రాజ్యాంగ సవరణ చట్టం, 2003 ద్వారా రాజ్యాంగానికి చేర్చిన భాషలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ) 19వ భాష - బోడో
బి) 20వ భాష - డోగ్రీ
సి) 21వ భాష - మైథిలి
డి) 22వ భాష - సంతాలి
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, డి

**106. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పేర్కొన్న వివిధ భాషలు, అవి వాడుకలో ఉన్న ప్రాంతాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. మైథిలి 1. అసోం
బి. డోగ్రీ 2. జమ్మూకశ్మీర్
సి. బోడో 3. బీహార్, జార్ఖండ్
ఎ) ఎ-2, బి-3, సి-1
బి) ఎ-1, బి-2, సి-3
సి) ఎ-3, బి-2, సి-1
డి) ఎ-2, బి-1, సి-3

**107. 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిన రాజ్యాంగంలో గుర్తించిన 14 భాషలకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.**
ఎ) అస్సామి, కశ్మీరీ, పంజాబీ, మరాఠీ, సంస్కృతం
బి) ఒడియా, బెంగాలి, గుజరాతి, హిందీ, ఉర్దూ
సి) తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ
డి) మణిపురి, నేపాలీ, మలయాళం

**108. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌కు సంబంధించి కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. దీనిలో ప్రారంభంలో న్యాయ సమీక్షకు గురికాని 13 అంశాలు ఉండేవి
బి. ప్రస్తుతం దీనిలో న్యాయసమీక్షకు గురికాని అంశాల సంఖ్య 284గా పేర్కొన్నారు
సి. 1973, ఏప్రిల్ 24 తర్వాత ఈ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు న్యాయసమీక్షకు గురిఅవుతాయని సుప్రీంకోర్టు పేర్కొంది
ఎ) ఎ, బి బి) ఎ, సి
సి) బి, సి డి) ఎ, బి, సి

**109. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పేర్కొన్న అంశాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే వాటిని న్యాయసమీక్షకు గురి చేయవచ్చు అని 2007లో సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?**
ఎ) శరత్ మిశ్రా vs స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్
బి) కిహోటో vs స్టేట్ ఆఫ్ తమిళనాడు
సి) బీసీ రావత్ vs యూనియన్ ఆఫ్ ఇండియా
డి) సజ్జన్ సింగ్ vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు

**110. కింది అంశాల్లో సరైనది గుర్తించండి.**
ఎ. అధికార భాషా చట్టం 1963లో రూపొందింది
బి. రాజ్యాంగం ప్రకారం కేంద్ర అధికార భాష - హిందీ
సి. ఆర్టికల్ 351 ప్రకారం హిందీ భాష అభివృద్ధికి కేంద్రం చర్యలు చేపట్టాలి
డి. రాజ్యాంగం ప్రకారం 8వ షెడ్యూల్‌లో కొత్త భాషలను చేర్చాలంటే పార్లమెంట్ 2/3 వంతు ప్రత్యేక మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదించాలి
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, డి డి) ఎ, బి, సి, డి

**111. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. అధికార భాషా చట్టం 1963 ప్రకారం హిందీతో పాటు ఇంగ్లిష్ వినియోగం 1965 తర్వాత కూడా కొనసాగుతుంది
బి. కేంద్రానికి, రాష్ట్రాలకు అనుసంధాన భాష - ఇంగ్లిష్
సి. రాజ్యాంగం ప్రకారం జాతీయ అధికార భాష - హిందీ
డి. ఇంగ్లిష్ అధికార భాషగా ఉన్న రాష్ట్రం - నాగాలాండ్
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, డి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, సి, డి

**112. కింది అంశాల్లో సరైనది గుర్తించండి.**
ఎ. 1955లో బీజీ ఖేర్ చైర్మన్‌గా అధికార భాష కమిషన్ ఏర్పడింది
బి. 1957లో గోవింద్ వల్లభ్ పంత్ చైర్మన్‌గా అధికార భాషపై అధ్యయనం కోసం పార్లమెంట్ సంఘాన్ని ఏర్పాటు చేశారు
సి. కేంద్ర అధికార భాషా సంఘానికి చైర్మన్, సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు
డి. కేంద్ర అధికార భాషా సంఘం తన నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పిస్తుంది
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, డి

**113. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో పేర్కొన్నప్పటికీ ఏ రాష్ట్రానికి/కేంద్రపాలిత ప్రాంతానికి అధికార భాష కానిది ఏది?**
ఎ. సింధీ బి. సంస్కృతం
సి. మణిపురి డి. ఎ, బి

**114. ప్రాచీన భాష హోదా లేని దాన్ని గుర్తించండి.**
ఎ. తమిళం, సంస్కృతం
బి. మలయాళం, ఒడియా
సి. కొంకణి, మరాఠీ
డి. తెలుగు, కన్నడ

**115. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఆర్టికల్ 350(బి) ప్రకారం భాషా పరమైన మైనార్టీ కమిషన్‌ను ఏర్పాటు చేశారు
బి. 1957లో మైనార్టీ భాషా కమిషన్ ఏర్పడింది
సి. మైనార్టీ భాషా కమిషన్ ప్రధాన కార్యాలయం అలహాబాద్‌లో ఉంది
డి. మైనార్టీ భాషా కమిషన్‌ను అల్పసంఖ్యాక వర్గాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తుంది
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, డి
సి) ఎ, సి, డి డి) బి, సి

**116. రాజ్యాంగంలోని వివిధ భాగాలు, వాటిలో వివరించిన అంశాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. 1వ భాగం 1. భారత యూనియన్, భూభాగ పరిధి
బి. 2వ భాగం 2. ఆదేశిక సూత్రాలు
సి. 3వ భాగం 3. ప్రాథమిక హక్కులు
డి. 4వ భాగం 4. పౌరసత్వం
ఎ) ఎ-2, బి-1, సి-3, డి-4
బి) ఎ-1, బి-2, సి-3, డి-4
సి) ఎ-1, బి-4, సి-3, డి-2
డి) ఎ-4, బి-1, సి-3, డి-2

**117. రాజ్యాంగంలోని వివిధ భాగాలు, వాటిలో వివరించిన అంశాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. 5వ భాగం 1. కేంద్రపాలిత ప్రాంతాలు
బి. 6వ భాగం 2. కేంద్ర ప్రభుత్వం
సి. 7వ భాగం 3. రాష్ట్ర ప్రభుత్వం
డి. 8వ భాగం 4. పార్ట్ -బి రాష్ట్రాలు
ఎ) ఎ-2, బి-3, సి-4, డి-1
బి) ఎ-1, బి-3, సి-4, డి-2
సి) ఎ-2, బి-4, సి-3, డి-1
డి) ఎ-3, బి-2, సి-4, డి-1

**118. భారతదేశ పౌరసత్వం గురించి రాజ్యాంగంలో ఏ ఆర్టికల్స్‌లో వివరణ ఉంది?**
ఎ) ఆర్టికల్స్ 4 నుంచి 12
బి) ఆర్టికల్స్ 5 నుంచి 13
సి) ఆర్టికల్స్ 3 నుంచి 11
డి) ఆర్టికల్స్ 5 నుంచి 11

**119. రాజ్యాంగంలోని 7వ భాగాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా తొలగించారు?**
ఎ) 4వ రాజ్యాంగ సవరణ చట్టం 1955
బి) 15వ రాజ్యాంగ సవరణ చట్టం 1963
సి) 7వ రాజ్యాంగ సవరణ చట్టం 1956
డి) 17వ రాజ్యాంగ సవరణ చట్టం 1964

**120. రాజ్యాంగానికి నూతనంగా చేర్చిన రాజ్యాంగ భాగాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. 9 (ఎ) భాగాన్ని 74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు
బి. 9 (బి) భాగాన్ని 97వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు
సి. 4 (ఎ) భాగాన్ని 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు
డి. 14 (ఎ) భాగాన్ని 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, బి, డి డి) ఎ, సి, డి

**121. రాజ్యాంగానికి నూతనంగా వివిధ భాగాలను చేర్చిన ప్రధానులకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. 4 (ఎ) భాగాన్ని 1976లో ఇందిరా గాంధీ చేర్చారు
బి. 14 (బి) భాగాన్ని 1978లో మొరార్జీ దేశాయ్ చేర్చారు
సి. 9 (ఎ) భాగాన్ని 1992లో పీవీ నరసింహారావు చేర్చారు
డి. 9 (బి) భాగాన్ని 2011లో మన్మోహన్ సింగ్ చేర్చారు
ఎ) ఎ, బి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, సి, డి

**122. రాజ్యాంగంలోని వివిధ భాగాల్లో పేర్కొన్న అంశాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. 9వ భాగం 1. ప్రాథమిక విధులు
బి. 9(ఎ) భాగం 2. సహకార సంఘాలకు రాజ్యాంగ భద్రత
సి. 9(బి) భాగం 3. పంచాయతీ రాజ్ వ్యవస్థకు రాజ్యాంగ భద్రత
డి. 4(ఎ) భాగం 4. పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ భద్రత
ఎ) ఎ-3, బి-4, సి-2, డి-1 బి) ఎ-3, బి-4, సి-1, డి-2
సి) ఎ-4, బి-3, సి-2, డి-1 డి) ఎ-4, బి-1, సి-2, డి-3

**123. రాజ్యాంగంలోని వివిధ భాగాల్లో వివరించిన అంశాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. 10వ భాగం 1. కేంద్ర రాష్ట్రాల మధ్య గల ఆర్థిక సంబంధాలు
బి. 11వ భాగం 2. భారత్‌లో అంతర్రాష్ట్ర వర్తక వాణిజ్యం
సి. 12వ భాగం 3. షెడ్యూల్డ్, గిరిజన ప్రాంతాల పరిపాలన
డి. 13వ భాగం 4. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న శాసన, పరిపాలన సంబంధాలు
ఎ) ఎ-2, బి-4, సి-3, డి-1 బి) ఎ-3, బి-4, సి-1, డి-2
సి) ఎ-4, బి-3, సి-1, డి-2 డి) ఎ-3, బి-2, సి-1, డి-4

**124. రాజ్యాంగంలో షెడ్యూల్డ్, గిరిజన ప్రాంతాల పరిపాలన గురించి ఏ ఆర్టికల్ లో వివరణ ఉంది?**
ఎ) ఆర్టికల్ 244, 244 (ఎ)
బి) ఆర్టికల్ 243, 243 (ఎ), 243 (బి)
సి) ఆర్టికల్ 242, 243, 244
డి) ఆర్టికల్ 239, 240, 241

**125. రాజ్యాంగంలోని వివిధ భాగాల్లో పేర్కొన్న అంశాలకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. 14వ భాగం 1. ఎన్నికలు, కేంద్ర ఎన్నికల సంఘం
బి. 15వ భాగం 2. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల సంక్షేమం
సి. 16వ భాగం 3. కేంద్ర, రాష్ట్ర సర్వీసులు
డి. 17వ భాగం 4. అధికార భాష
ఎ) ఎ-2, బి-4, సి-1, డి-3 బి) ఎ-3, బి-1, సి-4, డి-2
సి) ఎ-3, బి-1, సి-2, డి-4 డి) ఎ-1, బి-3, సి-2, డి-4

**126. రాజ్యాంగంలో పరిపాలనా ట్రిబ్యునల్ గురించి ఏ ఆర్టికల్‌లో వివరణ ఉంది?**
ఎ) ఆర్టికల్ 322, 323
బి) ఆర్టికల్ 32 (ఎ), 32 (బి)
సి) ఆర్టికల్ 323 (ఎ), 323 (బి)
డి) ఆర్టికల్ 223 (ఎ), 224 (బి)

**127. కేంద్ర అధికార భాషకు సంబంధించి వివరణ రాజ్యాంగంలో ఏ ఆర్టికల్స్‌లో ఉంది?**
ఎ) ఆర్టికల్ 343 నుంచి 351
బి) ఆర్టికల్ 342 నుంచి 350
సి) ఆర్టికల్ 339 నుంచి 343
డి) ఆర్టికల్ 340 నుంచి 349

**సమాధానాలు**

| | | |
|---|---|---|
| 102.బి | 103.ఎ | 104.డి |
| 105.ఎ | 106.సి | 107.డి |
| 108.డి | 109.బి | 110.డి |
| 111.బి | 112.బి | 113.డి |
| 114.సి | 115.ఎ | 116.సి |
| 117.ఎ | 118.డి | 119.సి |
| 120.ఎ | 121.సి | 122.ఎ |
| 123.బి | 124.ఎ | 125.సి |
| 126.సి | 127.ఎ | |

శైలేంద్ర రెడ్డి
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్